క్లుప్తంగా

చేనేత కార్మికులను ఆదుకోవాలి


అల్లాడి సూర్య భాస్కర్

పెనుగొండ: భారీ వర్షాలు, వరదలతో రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన చేనేత కార్మికులను ప్రభుత్వం సత్వరం ఆదుకోవాలని జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి సూర్య భాస్కర్ రావు విజ్ఞప్తి చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ చేతి వృత్తులపై ఆధారపడి చాలామంది జీవిస్తున్నారన్నారు. మూడు రోజుల నుంచి రాష్ట్రం అంతటా భారీ వర్షాలతో గ్రామాలు మునిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరిలో 18 శాతం చేనేత కార్మికులు ఉన్నారన్నారు. నష్టపోయిన చేనేత కార్మికులందరికీ 25 కేజీల బియ్యం, రూ.5000 ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు.

వరద బాధితులకు ఆహారం సరఫరా


వరద బాధితులకు ఆహారం తరలిస్తున్న బస్సు వద్ద స్వర్ణాంధ్ర యాజమాన్యం, తహసీల్దార్

నరసాపురం రూరల్: వరద బాధితులను ఆదుకునేందుకు నరసాపురం మండలం సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం 5 వేల భోజన ప్యాకెట్లు సిద్ధం చేయడం అభినందించదగిన విషయమని తహసీల్దార్ రాజరాజేశ్వరి అన్నారు. కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సిద్ధం చేసిన భోజన ప్యాకెట్లు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్‌లను ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో ప్యాకింగ్ చేసి బస్సులో గురువారం విజయవాడకు పంపించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.సత్యనారాయణ, డైరెక్టర్‌లు అడ్డాల శ్రీహరి, పులపర్తి వెంకటేశ్వరరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య సాయం పంపిణీ

పెనుగొండ: విజయవాడలోని వరద బాధితులకు పెనుగొండ చెరుకువాడ బ్రాహ్మణ సమాఖ్య అండగా నిలిచి సహాయం అందించింది. గురువారం పెనుగొండ నుంచి సంఘ అధ్యక్షుడు మొక్కరాల రాధాకృష్ణ, పూర్వాధ్యక్షుడు జోశ్యుల శ్రీరామ్ ప్రకాశ్‌ల ప్రోత్సాహంతో నండూరి సురేష్ ఇతర సభ్యులు విజయవాడ వెళ్లి 1500 వాటర్ బాటిల్స్, బిస్కెట్, బ్రెడ్ ప్యాకెట్లు, రగ్గులు పంపిణీ చేశారు, పెనుగొండ తహసీల్దారు జి.అనిత కుమారి ద్వారా వీటిని బాధితులకు అందించారు.

మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కాపు క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహనరావు అన్నారు. గురువారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద యునైటెడ్ కాపు క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ సందర్భంగా 500 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు జక్కంపూడి మధన్, సెక్రటరీ వేరుకొండ దుర్గాప్రసాద్, సభ్యులు పస్యావుల రవి, రావూరి అప్పారావు పాల్గొన్నారు.

ఉత్తమ గురువులకు సత్కారం


ఎస్.శామ్యూల్ జాన్సన్, ఆర్‌వీ సూర్యనారాయణ, ఎ.మాణిక్యమ్మ, బి.చంద్రశేఖర్, బి.సుబ్బారావు, కె.వెంకటరావులను సత్కరించిన కేంద్ర మంత్రి, కలెక్టర్, ఎస్పీలు

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. విద్యాశాఖలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

\- భీమవరం


ఎస్.సూర్యనారాయణ, డి.చింతయ్య, ఎం.బలరాముడు, పి.హరిబాబు, ఎన్‌బీ రత్నకుమారి, పి.రాధాకృష్ణ


ఎ.ఏసేపు, కె.రవికుమార్ వర్మ, జె.సునీత, పి.ధనలక్ష్మి, పి.కోటేశ్వరరావు, ఎం.రామచంద్రరావు


వై.సత్యనారాయణ, టి.వినోద, డీఎం గంగాప్రసాద్, డి.రుఫూస్ విజయకుమారి, డీవీఎస్ఎస్‌వీ ప్రసాదరాజు, జీఎన్.మారేశ్వరరావు


పి.కోటేశ్వరరావు, ఆర్.వెంకన్నబాబు, ఎ.జ్యోతి, పి.శ్రీనివాస్, వి.కిషోర్ బాబు, పి.కిషోర్


ఆర్.కృష్ణమోహన్, టి.విక్టర్‌బాబు, కె.నిర్మల, దీవీ సత్యనారాయణ, జి.బేబి ప్రశాంతి, సీహెచ్ఎస్‌వీఎస్ హరిరాజా


బీవీఎల్ ప్రసన్నదుర్గ, పి.వాణి పుణ్యవతి, వి.సూర్య కుమార్, కె.రామ్మోహనరావు, జి.శ్రీనివాస్, పి.కనక మహాలక్ష్మి


బి.రవి ప్రసాద్, ఎస్‌కే బాల ఈశ్వరయ్య, బి.రామకృష్ణ, బి.శ్రీనివాస్, కె.శ్రీదేవి, పి.గురుమూర్తి


కె.శ్రీనివాసరావు, కె.రాజశేఖర్, సీహెచ్ భాను ప్రకాష్, ఎం.సుధీర్ బాబు, వై.శ్రావణి, టీవీ భద్రాచార్యులు


కె.సాయిరెడ్డి, సీహెచ్‌వీ సత్యనారాయణ, జి.సుధాకర్, ఎంవీవీఎస్ఆర్ రాజరాజేశ్వరరావు, కె.సుధారాణి, రామాయణం శ్రీనివాస్


పి.శ్యామ్ సుందర్


డీఈఓ నాగమణి

ఉత్తమ సమాజ స్థాపన గురువుల బాధ్యత


పెనుగొండ: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఫ్యాప్టో, మండల విద్యాశాఖాధికారులు


నరసాపురం: అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో గురువులను సత్కరిస్తున్న ఆర్డీఓ అచ్యుత్‌అంబరీష్


పాలకొల్లు సెంట్రల్: రామ్‌శ్లోక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు

పెనుగొండ: ఉత్తమ సమాజ నిర్మించడంలో ముఖ్య భూమిక గురువులదేనని మండల విద్యాశాఖాధికారి డి.శుభాకరరావు అన్నారు. గురువారం మండలలంలో మండల విద్యాశాఖ, ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 పి.రామకృష్ణ, వెలిచేటి బాబూ రాజేంద్ర ప్రసాద్, దొడ్డిపట్ల నాగూర్, కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పెనుగొండలో భాష్యం పాఠశాలలోనూ, చైతన్య టెక్నో పాఠశాలలోనూ, మానవత, వాసవీ క్లబ్‌లు ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆచంట మండలంలో మానవత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

నరసాపురంలో...

నరసాపురం: నరసాపురం పట్టణంలో గురువారం గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలు, పాఠశాలల్లో వేడుకను ఘనంగా నిర్వహించి గురువులను సత్కరించారు. అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో మున్సిపాలిటీ, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో వేడుకను నిర్వహించి ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉపాధ్యాయులను సత్కరించారు. ఆర్డీఓ ఎం.అచ్యుత్ అంబరీష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్మన్లు కొత్తపల్లి నాని, కామన నాగిని, కౌన్సిలర్లు, ఎంఈఓ డి.పుష్పరాజ్యం పాల్గొన్నారు. వైఎన్ కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, బీజీబీఎస్ మహిళా కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ సూర్యా విద్యాసంస్థల ఆధ్వర్యంలో శ్రీహరిపేటలో వేడుకను ఘనంగా నిర్వహించి గురువులను సత్కరించారు. భాష్యం స్కూల్‌లో ప్రిన్సిపాల్ పాపారావు, బళ్ల స్వాతి ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: ఒక బిడ్డను లోకానికి పరిచయం చేసేది తల్లి, నడక నేర్పేది తండ్రి అయితే విద్యా బుద్ధులు నేర్పే గురువు పాత్ర కీలకమని హెచ్ఎం నిల్లా సురేష్ అన్నారు. గురువారం స్థానిక పెదగరువు మునిసిపల్ పాఠశాలలో రామ్‌శ్లోక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని గురుపూజోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ బాలుడు రిషి శ్లోక్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఉపాధ్యాయులు పి.ప్రతాప్‌రాజు, ఎం నల్లయ్య, టి శ్రీనివాసరావు, పి.లక్ష్మీనారాయణ, వినయలత, ఆధ్యాత్మిక గురువు ఎస్.భాగ్యలక్ష్మిలను సన్మానించారు. చాంబర్స్ కళాశాల, కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో, స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కె.విజయలక్ష్మి, వైస్ చైర్మన్ పి.ధనలక్ష్మి, కాపు వనిత క్లబ్ సభ్యులు యామన విజయలక్ష్మి, దేవరపు కాంచనమాల, సిద్ధిరెడ్డి శైలజారాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీకి ఇంటర్వ్యూ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం గెస్ట్ లెక్చరర్ పోస్ట్ భర్తీకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీకే మల్లేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 11 గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలో జూనియర్ కళాశాలలో సివిక్స్ అధ్యాపక పోస్టును భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే సభ్యులు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

పెనుగొండ: జాతీయ ఉపాధ్యాయరత్న డాక్టర్ కె.బాలచందర్‌ను డీవైఈఓ నాగేశ్వరరావు భీమవరంలో ఘనంగా సత్కరించారు. గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సత్కరించినట్లు డాక్టర బాలచందర్ విలేకరులకు తెలిపారు.

సీఆర్‌పీ శ్రీనివాస్‌కు సత్కారం

నరసాపురం రూరల్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇచ్చిన అవార్డుల్లో జిల్లాస్థాయి బెస్ట్ క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ (సీఆర్‌పీ)గా నరసాపురం మండలానికి చెందిన బొక్కా శ్రీనివాస్ ఎంపికయ్యారు. శ్రీనివాస్‌ను గురువారం కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తదితరులు భీమవరంలో ఘనంగా సత్కరించారు.

ఉధృతంగా వశిష్ట గోదావరి


వలంధర్ రేవులో గోదావరి ప్రవాహం

నరసాపురం: నరసాపురంలో వశిష్ట గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలంలో నీటమట్టం తగ్గుతుండగాఎగువ ప్రాంతాల నుంచి వశిష్ట గోదావరిలోకి నీరు భారీగా వచ్చి చేరుతోంది. అదేస్థాయిలో సముద్రంలో కలుస్తోంది. అయితే పోటు సమయం కావడంతో సముద్రంలో కలిసే నీరు నిలిచిపోవడంతో నరసాపురంలో నీటిమట్టం పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి నీరు వస్తున్నంత వరకూ ఇక్కడ నీటిమట్టం పెరుగుతూనే ఉంటుంది. దీంతో నరసాపురంలోని వలంధర్ రేవులో ప్రమాదకర స్థితిలో నీటి ప్రవాహం ఉంది. పిండ ప్రధానం షెడ్డు నీట మునిగిపోయింది. దీంతో రేవులో స్నానాలు చేయడానికి అనుమతించడం లేదు. అలాగే మాధవాయిపాలెం రేవులో పంటు రాకపోకలు నిలిపివేశారు. దీంతో ఉభయగోదావరి జిల్లాల ప్రజలు చుట్టుతిరిగి చించినాడ మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. రెండు, మూడు రోజులపాటు నరసాపురంలో గోదావరి ప్రవాహం అలాగే కొనసాగే అవకాశం ఉంది.

విద్యాభివృద్ధికి వాసవిక్లబ్ ప్రణాళిక


కార్యక్రమంలో మాట్లాడుతున్న క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్

నరసాపురం: 2024 సంవత్సరంలో విద్యాభివృద్ధికి పక్కా ప్రణాళికను అమలు చేస్తున్నామని తమిళనాడుకు చెందిన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్ చెప్పారు. గురువారం పట్టణంలోని అప్పన ప్లాజాలో వాసవి క్లబ్ నరసాపురం శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవిచంద్రన్ మాట్లాడుతూ దేశంలో అనేక క్లబ్‌లు సేవా దృక్పథంతో పని చేస్తున్నాయని చెప్పారు. పోలియో చుక్కలు, కంటి వైద్యం ఇలా ఒక్కో క్లబ్ పేరు చెబితే ఒక్కో క్లబ్ గుర్తుకు వస్తుందని అన్నారు. ఇకపై వాసవిక్లబ్ పేరు చెపితే దేశంలో విద్యాభివృద్ధి, విద్యార్థుల ఉన్నత చదువుకు స్కాలర్‌షిప్స్ గుర్తుకు వచ్చేలా ప్రణాళిక తయారు చేస్తున్నామని చెప్పారు. విజయవాడ వరద సాయంలో కూడా వాసవిక్లబ్ ముందుందని వివరించారు. ముందుగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కంటి పరీక్షలు, దంతపరీక్షలు, రక్త పరీక్షలు, గుండెజబ్బుల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ చక్క శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ వంకాలయ శ్యామల, నూలి శ్రీనివాస్, ఆత్మూరి నర్సయ్య, నరసాపురం శాఖ అధ్యక్షుడు జల్లూరి శ్రీనివాస్, కార్యదర్శి పద్మనాభుని సత్యనారాయణ, కోట్ల బాలకృష్ణ, జూలూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై రైతులకు ఆసక్తి కలిగించాలి



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అందే సూర్యావతి

మొగల్తూరు: వ్యవసాయంపై రైతులకు ఆసిక్తి కలిగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అందే సూర్యావతి కోరారు. మొగల్తూరు మండల పరిషత కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యావతి మాట్లాడుతూ గతంలో మండలంలో వేలాది ఎకరాలలలో సాగు చేపట్టేవారని, ప్రస్తుతం వందల ఎకరాలకు తగ్గిపోయిందన్నారు. వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ సార్వా సాగుకు సంబంధించి ప్రస్తుతం 478 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు వేశబూరు. వ్యవసాయ పనులు ఆలస్యం కావడంతో రైతులు సాగుపై అనాసక్తిగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ సూర్యావతి మాట్లాడుతూ వ్యవసాయం తగ్గడానికి గల కారణాలను విశ్లేషించి వాటి సమస్యలను పరిష్కరించి రైతులు సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ ఏఈ హరికృష్ణ మాట్లాడుతూ కాలువలు సకాలంలో వదిలినా కాలువలో నిలిచిపోయిన గుర్రపు డెక్క, చెత్త చెదారాలు కారణంగా శివారు ప్రాంతాలకు సాగు నీరు అందడం ఆలస్యమైందన్నారు. దీనిపై స్పందించిన ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ కాలువలు వదిలే ముందుగా చెత్త, చెదారాలు, గుర్రపు డెక్క తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశం ప్రారంభం కావడానికి ముందుగా ఇటీవల మృతి చెందిన పేరుపాలెం నార్త్-2 ఎంపీటీసీ సభ్యుడు కొమ్మూరి సూరయ్యనాయుడుకు. ముత్యాలపల్లి సర్పంచ్ కొపనాతి పల్లయ్య మృతికి సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, ఎంపీడీవో వి బాబ్జి రాజు, నాయకులు అందే భుజంగరావు పాల్గొన్నారు.

చంద్రమౌళీశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ నియామకం

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామంలో ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రభుత్వం నియమించింది. అభివృద్ధి కమిటీ సభ్యులుగా చెన్నాప్రగడ వెంకట రామచంద్రరావు, పింగలి గిరిజామనోహరశర్మ, అందే ఫణీంద్రనాథ్, మేళం రంగనాథ్, పెమ్మరాజు సూర్యవెంకట సుబ్బారావు, కోట్ల నాగేశ్వరరావు నియమించారు. ఈ మేరకు గురువారం దేవదాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీచేశారు. ఈ కమిటీ మూడేళ్లపాటు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చవితి సందడి షురూ


మండపాలకు గణపతి విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం

పెనుగొండ: వినాయక చవితి వేడుకలుకు ఊరూవాడా సిద్ధం అవుతుంది. శనివారం నుంచి గణపతి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. దీంతో గణపతి విగ్రహాలను మండపాలకు తరలిస్తున్నారు. శుక్రవారం ప్రతిమలను తీసుకు వెళ్లడం ఇబ్బందికరంగా ఉంటుందన్న భావంతో గురువారం ఉదయం నుంచి గణపతి విగ్రహాలను పెనుగొండ, సిద్ధాంతం వంటి ప్రాంతాల నుంచి పరిసర ప్రాంతాలకు భారీగా తీసుకువెళ్తున్నారు. తీన్‌మార్ వాయిద్యాలతో హోరెత్తిస్తూ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో ఊరేగింపుగా తరలిస్తున్నారు. గ్రామాల్లో పూలు, పండ్లు, పత్రిల అమ్మకాలు గురువారం నుంచే ప్రారంభమయ్యాయి., ఇళ్లల్లో పూజలు నిర్వహించడానికి గణపతి చిన్న మట్టి ప్రతిమల అమ్మకాలు ప్రారంభించారు.

లడ్డూ నైవేద్యాలు సిద్ధం

గణపతి ఉత్సవాల్లో ఆఖరి రోజున వేలం నిర్వహించే లడ్డూ నైవేద్యాలను స్వీట్ల దుకాణాల్లో పెద్ద ఎత్తున సిద్ధం చేశారు. కేజీ నుంచి 25 కేజీల లడ్డూలు వరకూ దుకాణదారులు సిద్ధం చేశారు. ముఖ్యంగా పెనుగొండ, సిద్ధాంతం స్వీట్ దుకాణాల్లో ఒక్కో దుకాణంలో 100 నుంచి రెండు వందల లడ్డూల వరకూ సిద్ధం చేశారు. 5 కేజీల నుంచి 25 కేజీల వరకూ ఉండే లడ్డూలను చలువ పందిళ్లలో 9 రోజులు పాటు పూజలు నిర్వహించి, ఆఖరి రోజున వేలం పాట నిర్వహిస్తారు. వేలం పాట ద్వారా దక్కించుకొన్న భక్తులు వాటిని వారి పంట చేలల్లోనూ చల్లుకోవడంతో పాటు, పరిసర ప్రాంతాల వారికి ప్రసాదంగా పంచి పెడుతుంటారు.